neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 17 ఆదివారం మే 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-

## రైతు సమస్యలపై అదే నిర్లక్ష్యం ధాన్యం సేకరణలో పూర్తి వైఫల్యం: వేముల

**నిజామాబాద్,మే16నీలగిరి వార్త,**

ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు.

### తమిళనాడు సిఎం, మంత్రులకు శాఖల

# కేటాయింపు...

- విజయ్ వద్దే హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
- సెంగొట్టియన్‌కు ఆర్థిక శాఖ కేటాయింపు

**చెన్నై,మే16నీలగిరి వార్తా**

ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మిని స్ట్రేషన్, మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపారుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్.ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదవ్ అర్జునకు కేటాయించారు.



# పేద ఆర్యవైశ్యులకు అండగా వుంటాను

**ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి, సంపూర్ణ మద్దతు ప్రకటించిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, సుధాకర్ పివిసి కంపెనీ ఎండి మీలామహదేవ్**

**నీలగిరి వార్త, సూర్యాపేట**

ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షునిగా పోటీ చేస్తున్నట్లు కలకోట లక్ష్మయ్య తెలిపారు. శనివారం సాయంత్రం జమ్మిగడ్డలో ప్రముఖ పారిశ్రామికవేత్త సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్ చేతుల మీదుగా ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాల నుండి సూర్యాపేట పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా వారిని ఆదుకుంటూ తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు ఓటర్లందరూ తనకు పెద్ద ఎత్తున మద్దతుగా నిలిచి ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వంత ఇల్లు లేని ఆర్యవైశ్యులు ఇంట్లో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి ఇంటి యజమానులు అవకాశం ఇవ్వడం లేదని, అందుకే సూర్యాపేటలో పెద్దల సహకారంతో కర్మకాండ భవనం కోసం స్థల సేకరణ చేసి నిర్మిస్తామని చెప్పారు. ప్రతిభావంతులైన పేద ఆర్యవైశ్యుల పిల్లలకు మెరిట్ స్కాలర్ షిప్ లు ఇస్తామని , పేదలకు పిల్లలకు నోట్ బుక్స్ అందిస్తామని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆఫీసు ప్రారంభిస్తామని అన్నారు . సూర్యాపేట పట్టణంలో 48 వార్డుల్లో ఆర్యవైశ్యుల జనాభా వివరాలు సేకరించి ప్రతి వార్డులో కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాల గురించి పేదలకు సమాచారం అందించి మున్సిపల్ చైర్ పర్సన్ సహకారంతో వారికి పథకాలు అందజేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. పేద ఆర్యవైశ్యులకు ఎమర్జెన్సీ వైద్య సహాయం కొరకు తక్షణము సహాయం చేయడం జరుగుతుందని, పేదఆర్యవైశ్యుల ఇంట్లో ఎవరైనా శివైక్యం చెందిన వారికి సహాయం చేయడం జరుగుతుందని చెప్పారు. మన వైశ్య పిల్లల వివాహం కోసం వాట్సాప్ లో ఉచిత మ్యాట్రిమోనీ గ్రూపును నిర్వహించటం జరుగుతుందని అన్నారు. మన సూర్యాపేట ఆర్యవైశ్యులకు హైదరాబాదులో వైశ్య హాస్టలు లో సీటు కావలసిన వారికి ఇప్పించడం జరుగుతుందని అన్నారు. సూర్యాపేట ఎంజీ రోడ్డు గాంధీ విగ్రహాన్ని పునరుద్దరణ చేసి అంగరంగ వైభవంగా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. వాసవి కన్యకా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, మరియు వాసవి మాత మాలధారణ చేయించడం కొరకు ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. సూర్యాపేటలో ఆర్యవైశ్య సంఘం కొరకు ఇచ్చిన స్థలంలో భవనం నిర్మించేందుకు దాతల సహకారం తీసుకుని నిర్మాణం చేస్తామని చెప్పారు. ఆర్యవైశ్య మహిళకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని నడపడం జరుగుతుందని అన్నారు. కాబట్టి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వెంబటి శబరినాథ్, మంచాల శ్రీనివాస్ గుప్త, యామా సంతోష్, జూలకంటి నాగరాజు, పబ్బతి ప్రవీణ్, తవిడిశెట్టి కృష్ణ కుమార్, జూలూరి కిరణ్ కుమార్, బెలిదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

## - ప్రధాని మోదీకి కవిత లేఖ

- ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ
- కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్
- కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు



ప్రభావితమవుతుందని ఆరోపణ

- నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం.“కేంద్ర మంత్రి వర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను” అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు.

# చెండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం...

**చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం...**

**చైర్మన్ కోడి శ్రీనివాసులు**

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 16 :**

చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న “ మన ప్రాంతం- మన బాధ్యత” అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు... చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని,చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు.మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ మల్లేశం, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

?



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్,మే16నీలగిరి వార్తా :**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.



# తూప్రాన్‌లో శని అమావాస్య వేడుకలు

**శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం.**

**తూప్రాన్, మే,16.నీలగిరి వార్తా ప్రతినిధి :**

శ్రీ విరాంజనేయ స్వామి ఆలయంలో శని అమావాస్య సందర్భంగా శనివారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై స్వయంభువుగా వెలిసిన ఈ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక దర్శనాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి సలక ఆత్రేయ శర్మ మాట్లాడుతూ, శనివారం రోజున వచ్చే అమావాస్యను “శని అమావాస్య”గా పిలుస్తారని, ఇది శనిదేవుడి అనుగ్రహం పొందేందుకు అత్యంత విశేషమైన రోజుగా పరిగణించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఈ రోజు చేసే పూజలు ఉపశమనం కలిగిస్తాయని వివరించారు.శని వక్రదృష్టి వల్ల కలిగే అడ్డంకులు, అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తగ్గేందుకు శని అమావాస్య రోజున భక్తితో చేసే పూజలు ఎంతో ఫలప్రదమని పేర్కొన్నారు. అలాగే శని మహర్దశ, అంతర్దశ ప్రభావాలు కూడా తగ్గుముఖం పడతాయని చెప్పారు. శనిదేవుడు కర్మకారకుడని, మనిషి చేసిన కర్మలకు తగిన ఫలితాన్ని ఇస్తాడని పేర్కొన్న ఆత్రేయ శర్మ, ఈ రోజు నిజాయితీతో, భక్తిశ్రద్ధలతో పూజిస్తే పాప పరిహారం లభించి ధర్మ మార్గంలో నడిపిస్తాడన్నారు. సోమరితనం, బద్ధకం తొలగి కష్టపడే స్వభావం పెరుగుతుందని, ఉద్యోగం, వ్యాపార రంగాల్లో ఎదురయ్యే ఆటంకాలు తొలగి అభివృద్ధి కలుగుతుందని తెలిపారు. శని అమావాస్య సందర్భంగా శనీశ్వరుడికి నువ్వుల నూనెతో తైలాభిషేకం చేయడం అత్యంత విశిష్టమని చెప్పారు. అలాగే శని బాధలు ఉన్నవారు హనుమంతుడిని పూజిస్తే శనీశ్వరుడు కటాక్షం చూపుతాడనే విశ్వాసం భక్తుల్లో ఉందన్నారు.ఈ ఆలయంలో ఆంజనేయస్వామితో పాటు దత్తాత్రేయ స్వామి, సాయిబాబా, సత్యనారాయణ స్వామి, వినాయకుడు, నవగ్రహాలు, శివాలయం కూడా ఉండటం ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రతి మంగళవారం, శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు శ్రీ సలాక ఆత్రేయ శర్మ తెలిపారు.శని అమావాస్య సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా భక్తుల రద్దీతో కళకళలాడగా, ప్రత్యేక హారతులు, తీర్థప్రసాదాల పంపిణీ భక్తి వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చాయి.



# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిన కేంద్రం

## తాళ్లతో ఆటో లాగి నిరసన చేపట్టిన సిపిఐ నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సి ఎన్ జి గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్లో ఆటోలను తాళ్లతో లాగుతూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద మధ్య తరగతి ప్రజలపై మరింత భారం పెరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచబోమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల నమ్మిస్తూ ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్లుగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పాలకులు ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించని ఎడల ప్రజా ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, దంతాల రాంబాబు, రేగటి లింగయ్య, చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, ఎండి పాషా, కుక్కడప్పు శౌరి, ఎడెల్లి శ్రీకాంత్, పూస్నం రమేష్ , అయితగాని కామేష్, గురు స్వామి, పొదిల వెంకటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ముమ్మరంగా కోతుల పట్టివేత..


## మున్ననూరు అడవులకు తరలింపు

## దేవరకొండ పట్టణ ప్రజల కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న

## మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో దీర్ఘకాలంగా వేధిస్తున్న కోతుల సమస్యకు మున్సిపల్ యంత్రాంగం ముమ్మర చర్యలతో చెక్ పెడుతోంది. తాను మున్సిపల్ చైర్‌పర్సన్ గా ఎన్నికైన మరుసటి రోజు నుంచే పట్టణంలో కోతుల తరలింపునకు ప్రత్యేక చర్యలు చేపడతానని ఇచ్చిన మాట ప్రకారం.. చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కోతుల పట్టివేత కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది.?ఇప్పటికే పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి 50కి పైగా కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇందులో భాగంగా, శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బోనులో 15 కోతులు చిక్కాయి. ఈ ప్రాంతాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు స్వయంగా సందర్శించి, కోతుల పట్టివేత ప్రక్రియను పర్యవేక్షించారు.?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలను, ముఖ్యంగా మహిళలు, పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతుల సమస్యను పూర్తిగా అదుపు చేయడమే తమ లక్ష్యమన్నారు. శనివారం పట్టుబడిన 25 కోతులను నల్లమల పరిధిలోని మున్ననూరు అటవీ ప్రాంతానికి (ఫారెస్ట్) సురక్షితంగా తరలించనున్నట్లు ఆమె వెల్లడించారు. పట్టణాన్ని కోతుల రహితంగా మార్చే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, కోతుల పట్టివేత నిర్వాహకులు సుబ్రహ్మణ్యం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మారోజు వీరన్న 27వ వర్ధంతి వేడుకలు

## -మారోజు వీరన్న 1999 మే 16న కరీంనగర్ జిల్లా నర్సింగాపూర్ లో జరిగిన ఎన్కౌంటర్లో అమరుడయ్యాడు ఆయన ఆలోచనలు సిద్ధాంతాలు ఇప్పటికీ తెలంగాణ అస్తిత్వ పోరాటాలకు సామాజిక విప్లవాలకు దిక్సూచిగా నిలుస్తున్నాయి.

**మద్దిరాల నీలగిరి వార్త మే 17**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కర్విరాల కొత్తగూడెంలో మారోజు వీరన్న 27వ వర్ధంతి సందర్భంగా వీరన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి టీజేఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్ పాల్గొని మాట్లాడుతూ వీరన్న కేవలం వర్గ పోరాటం మాత్రమే కాకుండా కుల నిర్మూలన కూడా విప్లవంలో భాగం కావాలని బలంగా వాదించారు ఎర్ర పోరాటానికి నీలి మెరుపులు అద్దిన నాయకుడు అంటే కమ్యూనిస్టు భావజాలానికి అంబేద్కర్ ఆలోచనలను మహా నేత అని కొనియాడారు అంతేకాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలలో ఆయన కీలక పాత్ర పోషించాడని భౌగోళిక తెలంగాణతో పాటు సామాజిక తెలంగాణ కావాలని ఆకాంక్షించాడు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టి ఆర్ పి రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ వీరన్న కుమార్ దిశ మరియు న్యాయవాదులు వీరేష్ నాయక్ భాష బోయిన వేణు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల కమిటీ పట్ల హర్షం వ్యక్తం చేసిన వనం చంద్రమౌళి

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారి సేవలు త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం పట్ల దేవరకొండ పట్టణానికి చెందిన 1969 తెలంగాణ ఉద్యమ కారుడు వనం చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వంముందుకు రావడం శుభ సూచకమని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చైర్మన్ గా కె . కేశవరావు సభ్యులుగా పొన్నం ప్రభాకర్, కోదండరామ్ ,అద్దంకి దయాకర్ ను నియమించడం పట్ల ఉద్యమ కారుల పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి

## సిపిఐ మండల కార్యదర్శి బిమనపల్లి రమేష్

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి మే 16:**

పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం గట్టుపల్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ పాల్గొని మాట్లాడారు.మోడీ ప్రభుత్వం ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పేదవాడు తినే తిండిపై కూడా నిత్యవసర వస్తువులపై జిఎస్టి విధించి తిండిపై కూడా ఆంక్షలు విధించి పేదల నోటికాటి ముద్దను కొల్లగొడుతున్నారని వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ నిత్యావసర ధరలను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రాపోలు సత్తయ్య, ఐతరాజు లక్ష్మయ్య, కారింగు శ్రీను, దుబ్బాక రాములు , కట్ట చెన్నయ్య, బాలేం లింగయ్య, సుధాకర్ రెడ్డి, కొండపల్లి ముత్యాలు, పార్టీ నాయకులు శాఖ కార్య దర్శిలు పాల్గొన్నారు.




# నేడు సర్పంచులతో సమావేశం.

**కమాన్ పూర్ నీలగిరివార్త: మే 16.**

మూడు మండలాల పలువురు సర్పం చులతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాసి మల్ల సుధాకర్ పేర్కొన్నారు. ఇందులో కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, జూలపల్లి, పెంచికల పేట, సిద్ది పల్లె, నాగారం, రొంపి కుంట, పేరా పల్లి, గొల్లపల్లి, గుండారం, తోపాటు రామగిరి మండలంలోని కల్వచర్ల, రత్నాపూర్, పన్నూరు, నాగేపల్లి, బేగంపేట, ఆదివారం పేట, శ్రీ లధన పూర్ , రాజాపూర్ లొంక కేసారం, అలాగే పెద్దపల్లి మండలంలోని సబితం, రంగాపూర్, రాఘవాపూర్ గ్రామాల సర్పంచులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళాశాల లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని సుధాకర్ పేర్కొన్నారు. ప్రతి సర్పంచ్ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య జన్మదిన వేడుకలు

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య పుట్టినరోజు సందర్భంగా ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 16**

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండవ చంద్రయ్య, పుట్టినరోజు సందర్భంగా ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు వృద్ధాశ్రమంలో పంపిణీ చేసి ఈ సందర్భంగా మండవ చంద్రయ్య మాట్లాడుతూ, నాపుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు అందజేయడం చాలా ఆనందంగాఉందని,దాతలు ముందుకు వచ్చి వృద్ధాశ్రమానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు,ఈకార్యక్రమంలో ఆశ్రమనిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :**

గ్రామ సమగ్రాభివృద్ధికి గ్రామస్తులందరూ సహకారం అందించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సౌకర్యం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని గ్రామ అభివృద్ధి చేయటకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు.సమావేశంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనీషా ప్రదీఫ్,పోలేబోయిన విజయ నాగరాజు,నాగవరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్,కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది

## మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం.

## బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 16**

మునగాల:?ఎన్నికల సమయంలో ఎలాంటి శరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచిందని బిజెపి కిసాన్ మోర్చా జాతీయకార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. శనివారం అల్వాల పురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకైనా రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేశారా అని ప్రశ్నించారు. వరంగల్ డిక్లరేషన్లో ఇచ్చిన హామీలపై ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.?రుణమాఫీ కాకపోవడం వల్ల బ్యాంకుల అప్పులు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రుణాలు రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని కూడా ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. రైతులు పండించిన చివర గింజ వరకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతో మిల్లర్లు, అధికారులు కలిసి కుమ్మక్కయి రైతులను నట్టేట ముంచారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని,రాబోయే వానాకాలం సీజన్ నుండి నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అగ్రికల్చర్ ఆఫీసర్లు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర పెంచినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మామిడి తోటలను పరిశీలించారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి అశోక్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెలివోలు చిట్టిబాబు, సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, యడ్లపల్లి రామారావు, వెంకట నరసయ్య, గోదేశీ లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ డెంగ్యూ నివారణ డే అవగాహన ర్యాలీ కార్యక్రమం

## డాక్టర్ వినయ్ కుమార్

## వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 16**

మునగాల:జాతీయ డెంగ్యూ నివారణ డే ను సందర్భంగా ప్రాధమికఆరోగ్యకేంద్రం రేపాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం గురించి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, సమాజంతో మమేకమై - డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు,అరోగ్య సిబ్బందికి సూచించారు. వారు మాట్లడుతూ, డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఇజాప్టై (టైగర్)దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా ( తౌక పురుగులు) లేకుండా చేసుకోవాలని,దోమ తెరలు వాడాలని, కిటికీలకు జాలిలు బిగించాలని, ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సునీత , ఫార్మసీ ఆఫీసర్ శాంతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర, ఆశాలు జ్యోతి, రమణ, పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నాం

## --- సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ మే 16నీలగిరివార్త**

వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని సుడా ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో పన్నెండు లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా అనేక మందిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని అందరికీ అందుబాటులో ఉంటూ వివిధ సమస్యలతో వచ్చే వారి కోసం పనిచేస్తూ అనారోగ్య సమస్యలతో బాధపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించిన హెల్ప్ డెస్క్ ఎంతో మంది నిరుపేదలకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని ప్రజల దీవెన ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో తంగెళ్లపల్లి లచ్చయ్య, గొడుగు పద్మ,బూస రమేష్,సర్దార్ అమరదీప్ కౌర్,సాయిల్ల కొమురవ్వ,చెల్లోజు శివమని, ఉప్పరిపల్లి కనకవ్వ,సర్దార్ గుర్మిత్ సింగ్,తాడూరి అంజలి, సానియా సారహా,చీగిరి దుర్గమ్మ, కొత్త తిరుపతి,కలకుంట్ల రవీందర్ రావు, కల్లేపల్లి శ్రీకర్, బోడనపు రమాదేవి, లింగంపల్లి శంకరయ్య, ఎర్రోజు శ్రీనివాస్,మీర్జా వాజిద్ బేగ్, మీస కొమురయ్య,ఎడ్ల మల్లమ్మ తదితరులు ఉన్నారు.

# మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆత్మీయ సన్మాన సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

## కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్ మే 16నీలగిరివార్త**

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మే 18, సోమవారం రోజున కరీంనగర్ జిల్లాకు మొదటిసారి విచ్చేస్తున్న సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ద్వారా విజ్ఞప్తి చేసినారు. మే 18, సోమవారం ఉదయం 09:00 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం నుండి ఇందిరా గార్డెన్స్ వరకు నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనవలసిందిగా కోరినారు. ర్యాలీ అనంతరం ఇందిరా గార్డెన్స్‌లో ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సన్మాన సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గౌ. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ మైనింగ్, కార్మిక శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్లతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జులు హాజరవుతున్నట్లు తెలిపినారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల, విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు.

# రాబోయే ఎన్నికలలో బిసి లను ఎమ్మెల్యుగా గెలిపించాలి

## టి ఆర్పి రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుండి బీసీ బిడ్డ వట్టె జానయ్య యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని గాంధీ పార్కులో జరిగిన బహుజన పోరాట యోధుడు, అమరుడు మారోజు వీరన్న 27వ వర్ధంతి సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారోజు వీరన్న ఆశించిన బహుజన వర్గాలు రాజ్యం ఏలే తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయాలని అన్నారు. బీసీలంతా ఏకమై తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీసీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 50 ఏళ్లుగా అగ్రవర్ణాల నాయకులు రాజ్యమేలుతున్నాయని తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రులు అగ్రవర్ణాలకు చెందిన వారే అయినారని, సమాజంలో 80 శాతం ఉన్న బీసీలు, బహుజనులు అంత ఏకమై బిసి నాయకున్ని ముఖ్యమంత్రి ఎన్నుకోవాలని అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలు తల్లులు పెద్ద ఎత్తున వచ్చారని, వారి కడుపుకోతకు చంద్రబాబు కారణమని అన్నారు. అమరులకు నివాళులు అర్పించారు. ఇంతవరకు మనం అగ్రవర్ణాలకే నాయకత్వాలకు కింద పనిచేసి వారికి ఓటు వేసి వారిని గెలిపిస్తున్నామని అందరూ కూడా బీసీలు ఏకమై బహుజన రాజ్యాధికారం కోసం పాటుపడాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అగ్రవర్ణాల కోసం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిందని వారి జనాభా కంటే ఎక్కువ రిజర్వేషన్లను



ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీసీ జెండా ఎగరేస్తామని అన్నారు. ఇక్కడ ఇంతకాలం పరిపాలించిన నాయకులు మూడు వర్గాలుగా విడిపోయి వారికి స్థానికంగా పదవులు లేకపోయినప్పటికీ వారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అడ్డం పెట్టుకొని పరిపాలన చేస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో బిసిలంతా ఐక్యమై సూర్యాపేట ఎమ్మెల్యేగా వట్టే జానయ్య యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో టిఆర్ పి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ , జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రదాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నెం మంజుల, జిల్లా యువజన అధ్యక్షులు కోలా కరుణాకర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి






## సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలి

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ మే 16నీలగిరివార్త**

విద్యార్థులు చదువుతోపాటు విభిన్న రంగాల్లో రాణించాలని, భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో సాంస్కృతిక వారసత్వానికి కళలకు నిలయమని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలరని తెలిపారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో విద్యార్థుల అభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆర్ట్ క్రాఫ్ట్ మేళా వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు. డ్రాయింగ్ కాంపిటీషన్, కళా ఉత్సవ్ వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో అనేక శిక్షణలు ఇప్పించామని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోనూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా పలు కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. జవహర్ బాల భవన్, కస్తూరిబా పాఠశాలలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్లు డి.శ్రీనివాస్, అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఉమా రాణి, జవహర్ బాల భవన్ సిబ్బంది మంజుల, శ్రీధర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# బాధ్యత మరువకుండా బతికపల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





## ప్రత్యేక నిధుల ద్వారా రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తా

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**పెగడపల్లి (ధర్మపురి) నీలగిరివార్త మే 16 :**

ధర్మపురి నియోజకవర్గ ప్రజలు తనపై విశ్వాసం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు బాధ్యతగా పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెంట లక్ష్మి బాయి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ధర్మపురి నియోజకవర్గంలోని 149 గ్రామాల్లో బతికపల్లి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని మంత్రి తెలిపారు. సుమారు 7వేల ఓటర్లు ఉన్న బతికపల్లి గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన నియోజకవర్గ ఓటర్ల సమస్యలే పరిష్కారం ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని మంత్రి తెలిపారు. బతికపల్లి గ్రామంలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు మహిళా సంఘాల భవన నిర్మాణం, కుల సంఘాల భవన నిర్మాణాలతో పాటు పల్లె దవాఖాన, ఇతర మౌలిక వసతులు కల్పనకు తన వంతుగా సహకరిస్తానని మంత్రి వివరించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించి బతికపల్లి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. బతికపల్లి గ్రామానికి 1920 రేషన్ కార్డులు మంజూరు చేసి ఇచ్చామని, 70 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాలో 3 కోట్ల 50 లక్షల రూపాయలను జమ చేశామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వరి ధాన్యం కొనుగోలులో రైతులను నిండా ముంచారని, ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, బుగ్గారం మండల మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్, గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి, మండల తహసిల్దార్ సయ్యద్ నిజాముద్దీన్, ఎంపీడీఓ శశి కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఏఎంసి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: రామకృష్ణ విజయభారతి మే15**

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని మంత్రి వెల్లడి
పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదన్న మంత్రి
డయాలసిస్ కేంద్రానికి నేటి నుంచి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభం
డయాలసిస్ రోగుల కోసం ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినట్లు ప్రకటన
ఉచితంగా ఆధునిక వైద్య సేవలు, పరీక్షలు, నాణ్యమైన మందులు అందిస్తున్న ప్రభుత్వం డయాలసిస్ కేంద్రంలో అదనపు బెడ్లు, ఏసీలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ రోగుల కోసం మరో అంబులెన్స్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడి రూ.22 కోట్లతో నిర్మించిన 100 పడకల నూతన ఆసుపత్రి భవనం త్వరలో ప్రారంభం
పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు
ఆసుపత్రి వద్ద రూ.5 లక్షలతో నూతన బస్ షెల్టర్ నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి ప్రకటన స్థానిక ప్రజాప్రతినిధులు ఆసుపత్రిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచన





# రూరల్ సీఐ కి బిసి ఆజాది ఫెడరేషన్ నాయకుల సన్మానం

**హుజురాబాద్ రూరల్, మే 16 విజయభారతి :**




బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం రూరల్ సీఐ శ్రీనివాస్ గారికి అభినందనలు బి. సి. ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్ గారిని పూల బోకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల బదిలీపై వచ్చిన హుజురాబాద్ రూరల్ శ్రీనివాస్ గతంలో హుజురాబాద్ టౌన్ ఎస్ఐగా పనిచేసి ప్రజల మెప్పు పొంది వృత్తిరీత్యా ఎలాంటి ఒత్తిడి లేకుండా సామాన్యులకు అందుబాటులో ఉండి సేవ చేశారని గుర్తు చేశారు ఇకముందు కూడా సామాన్య ప్రజల విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని సామాన్యులకు న్యాయం జరిగే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో , బి .సి. ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్ప కాయల సాగర్ తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘం సత్యనారాయణ,HRC రమేశ్, మాడుగుల ఓదెలు, మండల అధ్యక్షుడు నడిగోటి రమేష్, బూర్ల చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షుడు కొలిపాక క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శిమామునూరి ప్రవీణ్, ప్రచార కార్యదర్శిపంజాల వెంకటేశ్వర్లు, సొల్లు సల్మోహన్ ఎండి బాబర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# దివంగత కాంగ్రెస్ నేత కుటుంబ సభ్యులకు పరామర్శ...

కాంగ్రెస్ పార్టీ పక్షాన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం...

కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్..

**జమ్మికుంట,విజయభారతి మే 16..**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ సలీం ఈ నెల 4వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఈ నెల 14వ తేదీన తుదిశ్వాస విడిచాడు.కాగా శనివారం కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్, సలీం కుటుంబ సభ్యులను ధర్మారం గ్రామంలో పరామర్శించిన సందర్భంగా మాట్లాడుతూ సలీం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో కూడిన కార్యకర్త అని, పార్టీ కష్టకాలంలో సైతం పార్టీ పక్షాన నిలబడిన సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన వెంట మొహమ్మద్ కలీమొద్దీన్, మొహమ్మద్ అజీమ్, లాయఖ్ ఖాద్రీ, సలీం పాష,తదితరులు పాల్గొన్నారు..



# ప్రలోభాలకు లొంగిపోవొద్దు






## మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులకు గురి కావద్దు

## న్యాయపరమైన హక్కులను తెలుసుకోవాలి

## అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల

**జయశంకర్ భూపాలపల్లి.మే 16, (విజయభారతి )**

డబ్బులు, ఉద్యోగాల ఆశ చూపించి మహిళలను, చిన్నపిల్లలను లొంగదీసుకుంటారని ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా బాధితులు, లైంగిక దోపిడీ అనే అంశం పై శనివారం సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సఖి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో జడ్జి అఖిల ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రసంగి ంచారు. జిల్లాలో వెనకబాటుతనం ఉందని, దాన్ని ఆసరాగా చేసుకొని నేరస్థులు మోసాలు చేస్తారని అన్నారు. ప్రజల్లో విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాలు జరగకుండా కట్టడి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సి.డి.పి.ఓ. రాధిక, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ అసిస్టెంట్ జి. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ నీటిపారుదల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ఎమ్మెల్యే జీఎస్సార్...





**జయశంకర్ భూపాలపల్లి.16 మే, (విజయభారతి,)**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో శనివారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ నీటిపారుదల పనులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.రైతులకు సాగునీరు సమృద్ధిగా అందేలా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు దనసరీ అనసూయ సీతక్క,పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎంపీ బలరామ్ నాయక్,ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు,శాసన మండలి సభ్యులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.







**కమాన్ పూం విజయభారతి మే 16.**

మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని మహిళా సాధికారిక కేంద్ర కోఆర్డినేటర్ దయ అరుణ అన్నారు. శనివారం
కమాన్ పూర్ మండలం లోని , నాగారం మరియు పెరపల్లి గ్రామాలల్లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కుట్టు మెషిన్ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాల పై, మహిళ హక్కులు, చట్టాలు, పర్సనల్ హైజీన్, టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181, 14567, 155326, మిషన్ వాత్సల్య స్కీం యొక్క ఉపయోగం, బాల్య వివాహాల నిరోధిక చట్టం, పోస్కో చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు చట్టం, మహిళ, శిశు, దివ్యాంగ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ యొక్క సేవల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ కౌన్సిలర్ శ్రీమతి కె. విజయ, ట్రైనర్లు బి.సునీత, సరోజన, పద్మ మరియు గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్ట మధు జన్మదిన వేడుకలు





**కమాన్ పూర్, విజయభారతి మే 16 .**

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడాపుట్టినరోజుగా జరుపు కోవడం జరుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ జడ్పిటీసీ మేకల సంపత్ యాదవ్, నాయకులు పల్లె నారాయణ, కొండ వెంకటేష్, పోలుదాసరి సాయి కుమార్, ఆకుల ౧, కమ్మగోని భాస్కర్, కొయ్యడ రవి, నాగరాజు, అనిల్, పెండ్లి నారాయణ, నడిగొట్టు సంపత్, మేకల ఎల్లయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.నాగారం గ్రామంలో మండలంలోని నాగారం గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొట్ల సతీష్, చొప్పరి శ్రీనివాస్, మాచిడి శంకర్, పొట్ల శంకర్ లతో పాటు తదితరులు ఉన్నారు.

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 3వశనివారం అన్నదాన కార్యక్రమం

మియాపూర్ నీలగిరి వార్త.

అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రజా నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 3వ శనివారం మియాపూర్ లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు సేవాభావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పేద మరియు అవసరత ఉన్న ప్రజలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్న దానం మహాదానం అని అట్టేపల్లి రామప్రభు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మెగా మెడికల్ క్యాంపుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆహ్వానించిన యలమంచి ఉదయ్ కిరణ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

ఈ నెల 23వ తేదీన మియాపూర్ బీకే ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రి, ప్రజాసేవా పంథాలో అగ్రగామి నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. సమాజంలోని ప్రతి వర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపులో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు, ఉచిత వైద్యం, అవసరమైన మందులను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు , శరత్ , రాధాకృష్ణ , ప్రవీణ్ , వంశీ , శివ , ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ పూర్తి సహకారాన్ని అందించారు.



# రఘునాథ్ యాదవ్ విశిష్ట సేవలు అందించాలి..


శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్ ను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు , చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, సాంబశివరావు, శరత్, రాధాకృష్ణ, ప్రవీణ్, వంశీ, శివ మరియు ఇతర సభ్యులతో కలిసి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రఘునాథ్ యాదవ్ సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తూ, యాదవ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం గౌరవ సూచకంగా శాలువాతో సన్మానించి, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతకు ప్రతీకగా మొక్కలను అందజేశారు.



# శని జయంతి, అమావాస్య పురస్కరించుకుని నంది వడ్డేమాన్ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు





నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

శని జయంతి మరియు వైశాఖ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నంది వడ్డేమాన్ గ్రామంలోని ప్రసిద్ధ శనీశ్వరాలయం మరియు శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.?ఈ పూజా కార్యక్రమాల్లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, ఫరూఖ్‌నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమరీ మురళీధర్, మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ప్రముఖ యోగా గురువు గవ్వయ్య పంతులు శాస్త్రోక్తంగా పూజాలు జరిపించి, వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ?లోకకల్యాణార్థం ప్రత్యేక అర్చనలు?ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ... శని జయంతి, అమావాస్య ఒకే రోజు రావడం ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రజలందరికీ శని దోషాలు తొలగి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని, ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శనీశ్వరస్వామిని, పరమశివుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# డీజీపీ సీవీ ఆనంద్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ..

## నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లడి..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ తో శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తన సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని, పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ.. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు సీవీ ఆనంద్ అనుభవం, నాయకత్వం, సేవా భావం మరింత శక్తినివ్వాలని కోరుకున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ విస్తరించిందని, అత్యధిక జనాభా ఉన్నారని, ఆ ప్రాంతంపై నిఘాను పటిష్టం చేయాలని కోరినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అలాగే జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



# వడ్డెర సంఘం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గంజే రేణుక కు శుభాకాంక్షలు తెలిపిన ఎత్తరి భీమ్ రాజ్

హయత్ నగర్ నీలగిరి వార్త :

తెలంగాణ రాష్ట్రం వడ్డెర సంఘం కోపరేటివ్ సొసైటీ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన గుంజె రేణుక ను శనివారం అత్తాపూర్ లోని రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎత్తరి భీమ్రాజ్ వారితోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ ఉన్నారు.



# అఖిలభారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాయనంపెల్లి శ్రీనివాస్

ఎల్బీనగర్ నీలగిరి వార్త వార్త:

అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నయనం పెల్లి శ్రీనివాస్ గౌడ్ ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు కూరెల వేములయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక మంత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ భాద్యతను అప్పగించిన అధ్యక్షులు వేములయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఇంద్ర మల్లేశం గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బందారం అనిల్ గౌడ్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పద్మజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# సీసీ రోడ్డు పనులు ప్రారంభం.

కమాన్ పూర్ నీలగిరి వార్త :మే 16.

రామగిరి మండలం బుధవారం పేటలో సిసి రోడ్డు పనులు శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు గ్రామంలోని శీలం రాజు ఇంటి నుండి శీలం సదయ్య మన్నెపు వాడ సీసీ రోడ్డు నిర్మాణ పనులను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధార్తి బుచ్చన్న పటేల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మరియు అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుధవారం పేట గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ మరియు వార్డు సభ్యులు కన్నూరి రాకేష్, కన్నూరి శ్రావణ్, గ్రామ ప్రజలు శీలం రాజేంద్ర ప్రసాద్, ఎంజాల సతీష్, కన్నూరి కనకయ్య, ఎంజాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు...!



# ముద్రగడ పద్మనాభం తో రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ భేటీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి కిర్లంపూడి లో కాపు ఉద్యమ నేత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు ,మాజీ మంత్రి వర్యులు ముద్రగడ పద్మనాభం ,తనయుడు ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ని కలిసినప్పుడు జరిగిన సంభాషణను ముద్రగడ కి తెలిపారు.ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయ్యే దిశగా కృషి చేసి రాష్ట్ర ముఖ్య మంత్రిగా మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవాలి చెప్పినట్టు తోట తెలిపారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు టౌన్ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం , కాకినాడ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు గౌతు స్వామి, గణేశాల రాంబాబు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి కావాలని సత్యనారాయణ మూర్తి స్వామిని కోరుకున్న తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ విజయం సాధించాలి కోరుతూ అన్నవరం లో సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న:రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ శని జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డి , విజయం సాధించారని కోరుతూ అన్నవరం లో సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ. ఈ కార్యక్రమంలో కొవ్వూరు టౌన్ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం పాల్గొన్నారు



# ప్రజల భాగస్వామ్య తో స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం. ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : పరిసరాల పరిశుభ్రత ప్రజల బాధ్యత అని, రాష్ట్రం స్వర్ణ ఆంధ్రా గా మారాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు అన్నారు. కొవ్వూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర...స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానుకోవాలని సూచించారు. ముఖ్యంగా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లో మాత్రమే చెత్తను వేయాలన్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని పలు షాపులకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ దుర్గాప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్లు భావన రత్నకుమారి, సురపనేని చిన్ని, పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ దాయన రామకృష్ణ జనసేన పట్టణ మహిళా అధ్యక్షురాలు కె నవ్య పెనమాకు జయరాజు ఎక్సేంజ్ ఎస్సై సిబ్బంది మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




# మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముందుగా వాసవి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులను అభినందించారు.వేసవి కాలంలో ప్రజలకు చల్లని మజ్జిగ తాగునీరు అందించడం సేవాభావానికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సభ్యులు, నాళం శ్రీనివాస్ కాకి అనిల్ సూర్య మద్దుల సత్యనారాయణ , నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్లు భావన రత్నకుమారి సురపనేని చిన్ని మరపట్ల కళాధర్ చక్రవర్తి అర్జిల్లి రామకృష్ణ బేతిన నారాయణ కె నవ్య స్థానికులు పాల్గొన్నారు.



# రసాయన శాస్త్రంలో టి కరుణాకర్ కు డాక్టరేట్ (పిహెచ్ డి)

**కరీంనగర్ మే 16నీలగిరి వార్త ప్రతినిధి**

శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ లోని రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధనకు గాను టి కరుణాకర్ డాక్టరేట్( పిహెచ్ డి) సాధించారని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డాక్టర్ డి సురేష్ కుమార్ తెలిపారు. వీరు ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి గారి పర్యవేక్షణలో సింథసిస్ ఆఫ్ సర్టెన్ న్యూ ప్రినైలేటెడ్, గ్లైకోసైలిటెడ్ అండ్ బెంజైలేటెడ్ హిటరోసైక్లిక్ డెరివేటివ్స్ ఫ్రం 5-హా- మిథైలేటెడ్ ఎంబిలిన్ అండ్ దేర్ బయోలాజికల్ ఇవాల్యూయేషన్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి సతీష్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి సురేష్ కుమార్, ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, బి ఓ ఎస్ చైర్ పర్సన్ సరసిజ, రసాయన శాస్త్ర విభాగాధిపతి జయంతి, వి నమ్రత ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ, అధ్యాపకులు వీరిని అభినందించారు



# గురుకుల కళాశాల అభివృద్ధి కి కృషి

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్.

**నీలగిరి వార్తవాంగోదావరిఖని :**

రామగుండం మహిళా గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గా తేజస్విని ...... రామగుండం మహిళ గురుకుల కళాశాలకు నూతనంగా ప్రిన్సిపాల్ గా నియమితులైన తేజస్విని మేడం కి అభినందనలు తెలుపుతూ గురుకుల కళాశాల అభివృద్ధికి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తమ వంతు సహకారం అందిస్తామని తెలిపిన పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్, రామగుండం మహిళ గురుకుల కళాశాల చైర్మన్ ఉషారాణి మురళి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ మాధవి, కోశాధికారి అంజలి, కార్యదర్శులు రజిత, సంధ్యారాణి పేరెంట్స్ కమిటీ నాయకులు నవీన, శైలజ, కన్నం సంపత్, జ్యోతి,ప్రియాంక, కళ్యాణి, కవిత, శిరీష, స్వాతి, మమత, సునీత, రజిని, విజయ, యమునా, స్వప్న ప్రియ, భవాని, విజయలక్ష్మి, సమత, విజయ , తదితరులు పాల్గొన్నారు



# ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు

**నీలగిరి వార్త ప్రతినిధి**





**ఘట్కేసర్ మే 16 శనివారం** మేడ్చల్ జిల్లా పోచారం డివిజన్ పరిధిలోని అన్నో జిగూడ ఎన్ టి పి సి చౌరస్తా వరంగల్ హైవేపై నూతనంగా నిర్మిస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైన సందర్భంగా, రాజీవ్ గృహ కల్ప మరియు సత్యసాయి నగర్ కాలనీ వాసులు కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలిపారు ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పార్లమెంట్‌లో తన గళం వినిపించి పార్లమెంట్లో కీలక పాత్ర పోషించిన ఎంపీ ఈటల రాజేందర్ కు ప్రజలు పలు మార్లు ధన్యవాదాలు తెలిపారు, అలాగే, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి, సంబంధిత అధికారులతో నిరంతరం మాట్లాడి, రాజీవ్ గృహ కల్ప ప్రాంత ప్రజలు రోడ్డు దాటే సమయంలో జరిగిన ప్రమాదాలను వివరించి, తప్పకుండా అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని పట్టుదలతో కృషి చేసిన మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోంగళ్ళ బాలేష్ , సత్యసాయి నగర్ కాలనీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ జిహెచ్ఎంసి బిసి సంఘం ఉపాధ్యక్షులు కె. సతీష్ , స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు రావుల శ్రీకాంత్, బాలు యాదవ్, గుండె నరేష్, మధనయ్య భారత్ రెడ్డి, బండారి మహేష్, బాబు కుమార్, దాసి రాజేష్,గుర్రం అనిల్, రుత్విక్ గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం పై 6వ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

**కరీంనగర్ రూరల్ మండలం మే16నీలగిరి వార్త ప్రతినిధి**

6వ డివిజన్ (బొమ్మకల్-గుంటూరు పల్లి) లో తెలంగాణ ప్రభుత్వం ఐకెపి సెంటర్ నిర్వహణలో నిర్లక్ష్యం గురించి ధాన్యం సేకరణలో సమస్యలైన, మందకొడిగా కొనుగోళ్లు జరుగుతుండటం, రవాణా సౌకర్యాల కొరత,గన్ని సంచుల కొరత,కనీస మద్దతు ధర చెల్లించకుండా కామన్ ధర చెల్లించడం. బస్తాకు 43 కిలోలు ఎక్కువగా తూకం వేయడం , ఎండాకాలం కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం. అకాల వర్షాల పట్ల రైతులు ఆందోళన చెందుతుండటంతో ఈ ప్రధాన సమస్యలపై భారతీయ జనతా పార్టీ 6వ డివిజన్ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రం సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది రాజీవ్ రహదారి(శివాజీ విగ్రహం వద్ద ) ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి సీనియర్ నాయకులు అసిరి. తిరుపతి ,గాలిపెల్లి. నారాయణ , కాల్వ.రామచంద్రం, పుట్టపాక శ్రీధర్, పెద్ది.లక్ష్మణ్ , పోగుల సాయిచంద్, నేరెళ్ళ శశి, శంకర్,సంఘం అనిల్, రాజు, రైతులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి..

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి..

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్..

**జమ్మికుంట, నీలగిరి వార్త ప్రతినిధి**

శనివారం రోజున గ్రామపంచాయతీ కార్మికుల గ్రామ కమిటీ సమావేశం అంబాల సదయ్య అధ్యక్షతన జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో నిర్వహించిన అనంతరం పత్రికా ప్రకటన తెలియజేస్తూ కొప్పుల శంకర్, మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామాలను శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులకు గత 8 సంవత్సరాలుగా ఒకే జీతంపై ప్రభుత్వాలు పని చేయించుకుంటూ శ్రమదోపిడి గురిచేస్తున్నాయని, 2018లో సమ్మె చేసి సాధించుకున్న జీవో నెంబర్ 51 ద్వారా 8500 వేతనం ప్రభుత్వం అమలు చేస్తుందని ఇప్పటికి 8 సంవత్సరాలు కావస్తుందని, ఎనిమిది సంవత్సరాల కాలంలో కుటుంబ అవసరాలు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటికి అనుగుణంగా పంచాయతీ కార్మికుల జీతాలు పెంచకపోవడం ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నట్లేనని ఆరోపించారు.ం2023లో 33 రోజులపాటు సమ్మె సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు మేము అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తామని సమ్మె టెంట్ శిబిరాల వద్దకు వచ్చి హామీలు ఇచ్చారని అదే విధంగా ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందపరచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా కార్మికులకు వేతనాలు పెంచుట సంఘటన ఉంచితే, ఇచ్చే వేతనం కూడా ప్రతి నెల ఇవ్వకుండా రెండు నెలలకు ఒకసారి,మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తుందని, దీని వలన కార్మికులు మానసికంగా ఆర్థికంగా, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెల ప్రభుత్వమే ప్రత్యేక గ్రాండ్ ద్వారా కార్మికుల అకౌంట్లో పదో తేదీలకు వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, అలాగే కార్మికులందరి రెండో పి ఆర్ సి ప్రజలకు తీసుకొచ్చి 60 నెంబర్ జీవో ప్రకారం, స్థానిక సంస్థల నుండి మున్సిపల్ లో చెల్లిస్తున్నటువంటి బేసిక్ వేతనం 16,500 చెల్లించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఎండిగా రవీందర్రావు, మ్యాకమల్ల రాము, అప్పాల ప్రవీణ్, మోహన్, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు...



# బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా అడిచెర్ల రాజు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన అడిచెర్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఓబిసి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన అడిచెర్ల రాజు మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శి ఆఫీస్ బేరర్ గా అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ , రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లతోపాటు నా నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులకు మిత్రులు శ్రేయోభిలాషులు కార్యకర్తలకు అందరికీ అడిచెర్ల రాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం , ఓబీసీ మోర్చా బలోపేతం కోసం తన వంతు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా నల్ల పోచమ్మ ఆలయంలో శని హోమం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

అమావాస్య, శని జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్, కోటి బ్యాంక్ స్ట్రీట్, రాణి పార్క్ సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ ఆలయంలో శని హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు శని దేవుని ఆశీస్సులు కోరుతూ పలువురు భక్తులు పాల్గొనడంతో శని హోమం ప్రారంభమైంది. అనంతరం, బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణరావు మధ్యాహ్నం 12:30 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికుల నుండి అద్భుతమైన స్పందన లభించింది.కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భక్తులు, వాలంటీర్లు, మద్దతుదారులందరికీ ఎన్.ఆర్. లక్ష్మణరావు ధన్యవాదాలు తెలియజేశారు.



# నమలిగుండుపల్లి లో పోస్ట్ఆఫీస్ ఆధ్వర్యంలో పిఓఎస్బి ఇన్సూరెన్స్ మేళ

**వేములవాడ ప్రతినిధి**

## పోస్ట్ ఆఫీస్ ఐపి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి పోస్ట్ ఆఫీస్ అనుబంధ గ్రామమైన నమలిగుండుపల్లి లో పోస్ట్ ఆఫీస్ ఐపి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పిఓఎస్బి ఇన్సూరెన్స్ మేళ నిర్వహించడమైనది 20 రూపాయల ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన పథకములో భాగంగా ఇట్టి మేళాకు వేములవాడ రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ వేముల సతీష్ రెడ్డి ఉప సర్పంచ్ వంశీ కృష్ణ వార్డ్ మెంబర్స్ ఎస్పిఎం శ్రీహరి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు వట్టెంలా ఏగుర్ల రాజు ఫాజుల్ నగర్ గొడుగు శ్రీకాంత్ నూకలమర్రి బీపీఎం గూగులోతు తిరుపతి నాయక్ ఏబీపీఎం పంచిత మారుతి ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటయ్య పంచాయతీ కార్యదర్శి జరీనా ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# "మున్సిపల్" పారిశుధ్య విభాగంలో వసూలు. జవాన్ ఉద్యోగానికి 50 వేల నుండి 1 లక్ష






## టీ ఏ వై ఎస్ జిల్లా అధ్యక్షులు

### క్యాదాసి ప్రభాకర్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

కరీంనగర్ మున్సిపల్ పారిశుధ్య విభాగంలో కొందరు అధికారులు, మధ్యవర్తులు కలిసి నడుపుతున్న వసూళ్ల దందా...రోజురోజుకూ మాఫియా స్థాయికి చేరుకోవడం అత్యంత దారుణం. పారిశుధ్య కార్మికుల చెమటను దోచుకుంటూ, ఉద్యోగాల పేరుతో, హాజరు పేరుతో, షిఫ్ట్ల పేరుతో, కాంట్రాక్టుల పేరుతో పదోన్నతి పేరుతో వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని వస్తున్న ఆరోపణలు, ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే ఘటన.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికులను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తూ "డబ్బులు ఇవ్వకపోతే పని ఉండదు" అనే బెదిరింపులతో దోపిడీ చేయడం సిగ్గుచేటు. పేదల కడుపు కోసి అవినీతి సామ్రాజ్యం నిర్మించుకునే వారిని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఎట్టి పరిస్థితుల్లో సహించదు.డాక్టర్ బి,ఆర్,అంబేద్కర్ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ, కార్మికుల గౌరవాన్ని తుంగలో తొక్కే అవినీతి గ్యాంగ్పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేకపోతే ప్రజల మధ్యకు వెళ్లి ఈ అవినీతి బండారాన్ని బయటపెట్టి భారీ ఉద్యమానికి శ్రీకారం చుడతాం అని తెలియజేస్తున్నాం,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్లు మున్సిపల్ పారిశుధ్య విభాగంలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై న్యాయ విచారణ జరపాలి.సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయాలి.

కార్మికులను వేధిస్తున్న9 మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.పారిశుధ్య కార్మికులకు రక్షణ కల్పించాలి.అవినీతి వ్యవహారాలపై ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలి.,

ఘటన పైన జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గాలంటే కేంద్ర ప్రభుత్వం వీటిపై జీఎస్టీని ఎత్తివేయాలని ఆటోను త్రాడుతో లాగి సిపిఐ నిరసన.

**కోటగిరి, మే 16, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని బస్టాండ్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ఆటోను తాడుతో లాగి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ మండల కార్యదర్శి, ఏ.విటల్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరగవని చెప్పిన ప్రధాని మోడీ ప్రస్తుతం క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని పెట్రోల్, డీజిల్ ధరలను సుమారు 3 రూపాయలు పెంచడం దుర్మార్గమని అన్నారు గత ప్రభుత్వంలో 300 రూపాయలు ఉన్న గ్యాస్ ధర బిజెపి హయంలో వెయ్యి రూపాయలకు పైన చేరుకోవడంతో పాటు ప్రజలకు 45 రోజులు గ్యాస్ దొరికే పరిస్థితి లేదని, కమర్షియల్ గ్యాస్ దొరకకపోవడంతో చిరు వ్యాపారులు హోటల్లు బంద్ నిర్వహిస్తున్నారని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు సబ్సిడీలు పెంచి పేదలపై ప్రత్యక్ష భారాలు మోపడం సరికాదని ధ్వజమెత్తారు బిజెపి హయంలోనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై జీఎస్టీ తెచ్చిందని పెట్రోల్, డీజిల్ పై జివిస్టిని ఎత్తివేస్తేనే ధరలు తగ్గుతాయని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, నీలి.శంకర్, కే రాజు, రాములు, హనుమాన్లు ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# పోలీసు బదిలీల్లో పారదర్శకతకు పెద్దపీట

## కౌన్సిలింగ్ ద్వారా 9 మంది హెడ్ కానిస్టేబుళ్లకు పోస్టింగ్‌లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బదిలీల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు. కరీంనగర్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన 09 మంది హెడ్ కానిస్టేబుళ్లకు కౌన్సిలింగ్ మరియు సీనియారిటీ పద్ధతిలో పోస్టింగ్‌లను కేటాయించారు. వారితో జిల్లా ఎస్పీ వివరంగా మాట్లాడి వారి ప్రాధాన్యతలను తెలుసుకుని, విల్లింగ్ స్టేషన్లు, జీవిత భాగస్వామి ఉద్యోగ స్థానం (స్పౌస్), సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు మరియు సర్వీస్ రికార్డును పరిగణనలోకి తీసుకుని కౌన్సిలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు. అదేవిధంగా వారి పిల్లల విద్యాభ్యాసం గురించి కూడా ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, పారదర్శకమైన బదిలీలు సిబ్బందిలో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా బాధ్యతాయుత విధులకు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.పోలీసు అధికారిగా నైతిక విలువలు, సేవాభావం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. కొత్తగా పోస్టింగ్‌లు పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమ విధి ప్రాంతాల్లో అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. నరసింహారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు మరియు పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.





# వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా లోకేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా లోకేష్ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తానని తెలిపారు. గ్రూప్ వన్ లో మొదటిసారి పోస్టింగ్ రావడం అది కూడా వేములవాడ రాజన్న సన్నిధిలో చేయబోతుండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



# రూ.6.55 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్.

## నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు.

## ఖమ్మం-సూర్యాపేట జిల్లాలో 330 ఎకరాలకు సాగు జలాలు. రైతులను ఒప్పించేందుకు కౌన్సిలింగ్ నిర్వహించిన అధికారులు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం మే 16**

నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం లో రూ.6.55 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించిన స్థలం ను రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు శనివారం స్థల పరిశీలన చేశారు. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో మండలం లోని కట్టుకాచారం లో పాలేరు ఏటి పై చెక్ డ్యామ్ ను నిర్మించేందుకు రూ.6.55 కోట్ల ను మంజూరు చేయించారు. ఈ మేరకు శనివారం చెక్ డ్యామ్ అవసరమైన స్థలం ను పరిశీలించారు. చెక్ డ్యామ్ కు అవసరమైన స్థలం ను ఎంపిక చేశారు. హద్దులు ఏర్పాటు చేశారు. ఈ చెక్ డ్యామ్ వలన ఖమ్మం జిల్లాలో కట్టుకాచారం- సూర్యాపేట జిల్లాలోని కొత్తగూడెం గ్రామాలలో భూగర్భజలాలు పెంచటంతో పాటు 330 ఎకరాల ఆయకట్టుకు సాగు జలాలు అందనున్నాయి. కాగా ఓ రైతు చెక్ డ్యామ్ వలన తన పొలం కోత కు గురవుతుందని అభ్యంతరం చెప్పారు. ఈ మేరకు నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు లు రైతు కు కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం నాటికి సమస్య ను పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, ఇరిగేషన్ ఏఈ నరేష్, సర్వేయర్ మదనమోహన్, సర్పంచ్ బీ.సైదులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. చెక్ డ్యామ్ కు నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీనివాసరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొడాలి గోవిందరావు కృతజ్ఞతలు తెలిపారు.





# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల , ఆధ్వర్యంలో "విమెన్ హూ ఇన్‌స్పైర్ -- గర్ల్ బాస్ వర్క్‌షాప్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది .జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, వృత్తి అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం పట్ల అవగాహన కల్పించడంపై ప్రధానంగా దృష్టి సారించారు.కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మహిళా విభాగ సమన్వయకర్త, గణిత శాస్త్ర విభాగ సహాయ ఆచార్యురాలు డాక్టర్ టి. శ్రీలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె అతిథి వక్తలను ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమం మహిళలను ప్రోత్సహించేందుకు, సాధికారత కల్పించేందుకు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రధాన వక్తలుగా పాల్గొన్న లాంచ్ గర్ల్స్ సంస్థ ప్రోగ్రామ్ డెవలప్‌మెంట్ మేనేజర్ అనామిక సురేష్, డిజిటల్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీమతి షాలిని సెంథిల్ మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, విజయ సాధనలో విద్య యొక్క ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థినులు తమపై నమ్మకం పెంచుకోవాలని, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనాలని సూచించారు. లాంచ్ గర్ల్స్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ అనుషిలా ఛటర్జీ తన జీవిత అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. అండర్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న సమయంలో తాను తరగతి గదిలో మాట్లాడేందుకు, సమాధానాలు చెప్పేందుకు చేతిని ఎత్తేందుకు కూడా భయపడేదాన్నని తెలిపారు. తరువాత అమెరికాకు వెళ్లిన అనంతరం భయాన్ని జయించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకున్నానని, ప్రస్తుతం స్వతంత్ర మహిళగా ఎదిగానని పేర్కొన్నారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి విద్యార్థినులు కష్టపడి చదవాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,




జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ప్రోత్సహించారు. సమాజంలో బలమైన నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ జూమ్ సమావేశం పరస్పర చర్చలతో పాటు సమాచార ప్రధానంగా సాగింది. లక్ష్య నిర్ధారణ, వృత్తి అభివృద్ధి, జట్టు భావన, స్వతంత్రంగా ఎదగడం వంటి అంశాలపై విద్యార్థినులు విలువైన అవగాహన పొందారు. వర్క్‌షాప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, నాయకత్వ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని వక్తలు ప్రోత్సహించారు.

# 3,4 జోన్ల అధికారులు సిబ్బందికి గ్రీవెన్స్ నిర్వహించిన.

## వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

3,4 జోన్ల పరిధిలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బందికి సంబంధించిన శాఖ పరమైన సమస్యలపై ఇంచార్జ్ డిఐజి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపిఎస్ శుక్రవారం వరంగల్ రేంజ్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పదోన్నతులు, బదిలీలు, శాఖపరమైన క్రమశిక్షణ చర్యలకు సంబంధించి సిబ్బంది అధికారులు అందజేసిన దరఖాస్తులను వరంగల్ పోలీస్ కమిషన్ పరిశీలించారు.








# పదవి విరమణ పొందిన మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవిని సన్మానించిన.

## రాష్ట్ర కురుమ సంఘం నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రతినిత్యం ప్రజలకు సేవలు చేస్తూ కుల అభివృద్ధికి పాటుపడుతున్న 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి రాబోవు రోజులలో ఉన్నతమైన పదవులలో రాణించాలని రాష్ట్ర కురుమ సంఘం నాయకులు కంచు ప్రభాకర్ అన్నారు ఉర్సు కురుమవాడలో మరుపల్ల రవి ఇటీవల కార్పొరేటర్ పదవి విరమణ తర్వాత కురుమ సంఘం నాయకులు శాలువలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు రాష్ట్ర నాయకులు కంచు ప్రభాకర్ మాట్లాడుతూ పదవి రాగానే సరిపోదని అట్టి పదవికి న్యాయం చేసినప్పుడే ప్రజల గుండెల్లో నిలిచిపోయి గుర్తింపు వస్తుందన్నారు దీనికి అనుగుణంగా రాబోవు రోజులలో ఉన్నతమైన పదవులు వ రిస్తాయని ఆయన అన్నారు మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో రాబోవు రోజులలో ప్రజలకు సేవలు చేస్తానని అందులకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు నా పదవి కాలంలో రాజకీయాలకతీతంగా డివిజన్ ను అభివృద్ధి చేశానని ఆయన అన్నారు నా పదవి కాలంలో ప్రజలు ఇచ్చిన సహకారం ఏనాటికి మర్చిపోలేనని వారి దీవెనలు వలననే డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు కంచు ప్రభాకర్ మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చీర అశోక్ రంగశాయి పేట కురుమ సంఘం అధ్యక్షులు మండల హరీష్ నాయకులు అన్న రాజు జినుక రమేష్ చీర భరత్ మండల సీతారాములు కంచ మల్లయ్య మండల రాములు కుం డే రాజు కు0డె కుమార్ స్వామి ఆరె రవిలు ఉన్నారు.



# ఇళ్ల గణన తప్పులు దొర్లకుండా లెక్కించాలి.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

నేలకొండపల్లి మండలం లో ఇండ్ల గణన కార్యక్రమం లో తప్పులు దొర్లకుండా క్షేత్ర స్థాయి లోఖచ్చితంగా లెక్కించాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండలం లోని చెరువుమాధారం. రాయగూడెం, కట్టుకాచారం తదితర గ్రామాలలో శనివారం పర్యటించి సర్వే ను . పరిశీలించారు. ఎన్యూమరేటర్ల కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం లో మొత్తం 93 బ్లాక్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 91 మంది ఎన్యూమరేటర్స్, 16 మంది సూపర్వైజర్స్ లను నియమించినట్లు తెలిపారు. సర్వే ఖచ్చితంగా ఉండాలని సూచించారు. సోమవారం నుంచి జూన్ 9 వరకు సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. సకాలంలో లి సర్వే ను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎస్ వో స్పందన. మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్స్ ఆలస్యం మధుసూధన్రావు, పంచాయతీ కార్యదర్శి లు, ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు




# సీపీ ని మర్యాదపూర్వకంగా కలసిన కమ్యూనికేషన్ ఏసీపీ సుమతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమ్యూనికేషన్ విభాగానికి నూతన ఏసీపీ బాధ్యతలు బి. సుమతి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల సందర్భంగా.

## యూనివర్సిటీ ఆర్ సైన్స్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్, గ్రంథాలయ సంయుక్త పుస్తక ప్రదర్శన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,సుబేదారిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కళాశాల గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్. ఎం. రెహ్మాన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎస్. శ్రీదేవి కలిసి కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థుల దైనందిన జీవితంలో పుస్తకాల అవసరం ఎంతో ముఖ్యమని తెలిపారు.

కళాశాల గ్రంథపాలకులు కె. నరసయ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఆనందం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. అలాగే పుస్తకాల ప్రాముఖ్యత మరియు గ్రంథాలయ వినియోగంపై అవగాహన కల్పించారు. ఇతర గ్రంథాలయ సిబ్బంది సభ్యులు కూడా విద్యార్థులతో కలిసి చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# కష్టానికి దక్కిన గౌరవం.. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి

**నీలగిరి వార్త ,గోదావరిఖని :**




తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి నియామకం కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమంగా ఎదుగుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన ఆమెకు ఈ పదవి రావడం కష్టానికి దక్కిన గౌరవంగా నాయకులు అభివర్ణిస్తున్నారు.. సంధ్యారాణి 2006 నుంచి 2008 వరకు వీుజగా, 2008 నుంచి 2014 వరకుర్లు గ్రుజగా ప్రజాసేవలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందాం మహిళలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.రామగుండం ప్రాంతంలో మహిళల సమస్యల కోసం నిరంతరం పోరాడే పోరాట వనితగా కందుల సంధ్యారాణి ప్రత్యేక గుర్తింపు పొందారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి సేవలు అందించిన ఆమెను స్థానికులు "కరోనా కాలపు ఝాన్సీ రాణి లక్ష్మీబాయి"గా అభివర్ణిస్తున్నారు.పార్టీ పట్ల నిబద్ధత, కష్టపడే తత్వం, ప్రజల పట్ల మమకారం, సేవా దృక్పథమే ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చాయని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ బీసీ వర్గాల అభ్యున్నతికి పనిచేస్తానని కందుల సంధ్యారాణి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేస్తున్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పెట్రోల్ పంప్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి.

## ధర్మ సమాజ్ పార్టీ పెద్దపెల్లి జిల్లా మాజీ కన్వీనర్ కనకం గణేష్.

నీలగిరి వార్త గోదావరిఖని :

పాత రేటు తో కొన్న పెట్రోల్‌ను నిల్వల ఉంచి – పెరిగిన కొత్త ధరలకు అమ్ముతూ ప్రజల సొమ్మును దోపిడీ చేస్తున్న పెట్రోల్ బంకుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 15 May 2026 న దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే , ఐతే పెట్రోల్ బంకుల యాజమాన్యాలు లీటరుకు రూ. 3 చొప్పున ప్రజల నుండి వేల కోట్ల రూపాయలను అక్రమంగా దోపిడీ చేస్తున్నాయని ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ కన్వీనర్ మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పెద్దపల్లి జిల్లా నాయకులు కనకం గణేష్ మహారాజ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న ఈ భారీ దోపిడీ వెనుక ఉన్న కుట్రలను ప్రజల ముందుకు తెచ్చారు. ఈ సందర్భంగా కనకం గణేష్ మహారాజ్ మాట్లాడుతూ: హిందుస్తాన్ పెట్రోలియం (HP), ఇండియన్ ఆయిల్ (IOCL), భారత్ పెట్రోలియం (BPCL) వంటి ఇంధన సంస్థలు ధరలు పెంచినప్పుడు, పాత నిల్వలతో కొత్త ధరల దోపిడీ చేస్తున్న బంకుల యాజమాన్యాలు తాము గతంలోనే (తక్కువ ధరకు) కొనుగోలు చేసి నిల్వ ఉంచుకున్న పాత స్టాక్‌ను కూడా పెరిగిన కొత్త ధరలకే అమ్ముతున్నారు. వాస్తవానికి ఆ పాత నిల్వలు ముగిసేవరకు పాత ధరలకే అమ్మాల్సి ఉండగా, నిన్నటి రేటుతో కొన్న ఇంధనాన్ని ఈరోజు పెరిగిన రేటుకు అమ్ముతూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు, ప్రతి పెట్రోల్ బంకులో రోజుకు కనీసం 10 వేల నుండి 15 వేల లీటర్ల వరకు విక్రయాలు జరుగుతుంటాయి లీటరుకు రూ. 3 చొప్పున అదనంగా వసూలు చేయడం ద్వారా ఒక్కొక్క బంక్ యజమాని రోజుకు రూ. 30,000 నుండి రూ. 45,000వరకు వినియోగదారుల నుండి అక్రమంగా దోచుకుంటున్నారు. ఇది ఒక మన జిల్లా లేదా మండలానికి పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా సాగుతున్న పెద్ద కుట్ర అని... కావున మన పెద్దపల్లి జిల్లాలో ఈ భారీ దోపిడీని వెంటనే అరికట్టాలని సంబంధిత పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఽ మేజిస్ట్రేట్ పెద్దపల్లి జిల్లా పౌరసరఫరాల అధికారి , జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ / కంట్రోలర్ పెద్దపల్లి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ పెట్రోలియం కంపెనీల రీజినల్ సేల్స్ మేనేజర్ / ఎగ్జిక్యూటివ్ అధికారులు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పెట్రోల్ బంకుల్లో తక్షణమే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, నిల్వ రిజిస్టర్లను పరిశీలించి పాత నిల్వలను కొత్త ధరలకు విక్రయిస్తూ పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న ఈ భారీ దోపిడీ చేస్తున్న పెట్రల్ బంక్ యాజమాన్యాల పైన ఆవశ్యక వస్తువుల చట్టం , లీగల్ మెట్రాలజీ చట్టం, 2009 వినియోగ దారుల రక్షణ చట్టం, 2019,చర్యలు




తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ చర్యలు లేనిపక్షంలో సామాన్య ప్రజలను, వినియోగదారులను ఏకం చేసి సమంత అధికారుల కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ కన్వీనర్, , బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పెద్దపల్లి జిల్లా నాయకులు కనకం గణేష్ మహారాజ్ హెచ్చరించారు.

# గోపాలరావుపేట రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం:

రామడుగు: నీలగిరి వార్త

వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తక్కువ యూరియా వాడకం అవసరం మేరకు రసాయనాల వినియోగం పంట మార్పిడి పాటించడం మార్కెట్ లో గిరాకీ ఉన్న వారి రకాల సాగు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పై (రార్స్) జగిత్యాల శాస్త్రవేత్త డాక్టర్ స్వాతి రైతులకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రావు పేట సర్పంచ్ ఎడవెల్లి వనజ గుండి గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రభావతి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సూచన






నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: రామకృష్ణ

నీలగిరి వార్త మే 15

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో వైభవంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి జానపద కళారూపాలు, దేశభక్తి గీతాలు, నాటికలతో అలరించిన విద్యార్థులు గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ ఉందన్న కలెక్టర్ టిఎల్ఎం ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించిన కలెక్టర్ పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇతర రంగాల్లోనూ రాణించాలని సూచన సాంస్కృతిక కార్యక్రమాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్న కలెక్టర్ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి డిజిటల్ విద్య, స్మార్ట్ క్లాస్‌రూమ్స్‌తో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి నైతిక విలువలు కూడా అవసరమన్న కలెక్టర్ సరైన మార్గదర్శకత్వంతో గ్రామీణ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని వ్యాఖ్య వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, సైన్స్ ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రజలు ముందుకు రావాలి జిల్లా న్యాయమూర్తులు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి రామకృష్ణ నీలగిరి వార్త మే 16




జూన్ 20న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహణ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రజలు ముందుకు రావాలి : జిల్లా న్యాయమూర్తులు నాగర్ కర్నూల్ జిల్లా కోర్టులో అవగాహన సమావేశం నిర్వహణ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి రామాకాంత్ కీలక వ్యాఖ్యలు

ఉచితంగా, త్వరితగతిన కేసుల పరిష్కా రానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం జిల్లాలో ప్రస్తుతం సుమారు 15 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడి ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్‌ల నిర్వహణ సివిల్, భూవివాదాలు, మ్యాట్రిమోనియల్ కేసులకు రాజీ మార్గంలో పరిష్కారం కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రాంతాల్లో ప్రత్యేక లోక్ అదాలత్‌లు మీడియేటర్లకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ రిటైర్డ్ అధికారుల సహకారంతో మధ్యవర్తిత్వ వ్యవస్థ బలోపేతం కేసులు ఎక్కువ కాలం కొనసాగితే సమయం, డబ్బు, మానసిక ఒత్తిడి పెరుగుతుందని సూచన పోలీసు శాఖ కూడా రాజీ పరిష్కారాలకు సహకరించాలని విజ్ఞప్తి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో చింతలేని జీవితం కోసం లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు సమావేశంలో డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, ఎస్సై గోవర్ధన్ పాల్గొన్నారు



# జిల్లాలో ధాన్యం కొనుగోలు కు కట్టుదిట్టమైన చర్యలు.





## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి.మే 16,

నీలగిరి వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ అశోక్ కుమార్ సూచించారు. ఈ నేపథ్యంలో శనివారం గోర్లవీడు గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్లు, కొండంపేటలోని వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుల్లో ధాన్యం దిగుమతుల విధానం, నిల్వ పరిస్థితులు, నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యం స్టాక్‌లను తనిఖీ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో ధాన్యాన్ని విక్రయిస్తున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని మిల్ యాజమాన్యానికి సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, వాహనాలు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అక్నాలెడ్జ్‌మెంట్‌లను వెంటనే క్లియర్ చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో ఓపీఎంఎస్ ఎంట్రీల ప్రక్రియను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం టాబ్ ఎంట్రీలు 24 గంటలలోపు నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న టాబ్ ఎంట్రీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, సోమవారం నాటికి కనీసం 90 శాతం ఎంట్రీలు పూర్తి అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ రాములు, అసిస్టెంట్ సివిల్ సప్లైస్ అధికారి వేణు, సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ మోడీ రవీందర్:

రామడుగు నీలగిరి వార్త రామడుగు మండలం తిర్మలాపూర్

గ్రామం లో సర్పంచ్ మోడీ రవీందర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మరియు ఐకెపి కేంద్రం లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు శనివారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6.00 గంటల నుండి 10.00 గంటల వరకు పనిచేయాలని తెలిపారు.కూలీలు సేద తీర్చుకునేందుకు షేడ్ నెట్ వేయించారు. కూలీల సంఖ్య పెంపుకు కృషి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.కూలీలు పని చేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కట్ల రాములు వార్డు సభ్యులు తడగొండ రాజు పెంచాల అంజి తడగొండ నదియా నాయకులు నీలం పరశురాములు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంకా కాక వెంకటస్వామి పేరు చెప్పుకొని బ్రతుకుతారా..

.

## కాంగ్రెస్ నాయకులు కళ్లద్దాలు కొనుకుంటే మంచిది - మేడిపల్లి సంపత్

## 45000 ఉద్యోగాలు ఎప్పుడూ ఇస్తారు సార్ - రాజశేఖర్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

అనిల్ భగత్ : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి సంపత్, రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి అన్నారు. ఇరువై ఏళ్ల క్రితం రద్దైన వారసత్వ ఉద్యోగాలను సింగరేణి కార్మికుల కోసం తిరిగి ప్రారంభించి వారసత్వ ఉద్యోగాలు అందించడం జరుగుతుంది అన్నారు. కేసీఆర్ హయాంలో నూతన బొగ్గు గనులు ప్రారంభించడం జరిగిందని, సొంతింటి నిర్మాణం కోసం వడ్డీ లేని రుణం ఇవ్వడం కనిపించడం లేదా అని కాంగ్రెస్ నాయకులు కళ్లద్దాలు కొనుకుంటే మంచిది అన్నారు. 1998లో వారసత్వ ఉద్యోగాలకు మరణ శాసనం రాసిన కార్మిక సంఘాలు ఐ.ఎన్.టి.యు.సి, ఏ.ఐ.టి.యు.సి, సి.ఐ.టి.యు, హెచ్.ఎం.ఎస్, బి.ఎం.ఎస్ వంటి సంఘాలు అన్నారు. సింగరేణి సంస్థ 1994లో బి.ఐ.ఎఫ్.ఆర్ లోకి పోయిందని సంస్థ నష్టాల్లో ఉందని సిక్ ఇండస్ట్రీ జాబితాలో చేరిందని అన్నారు. నాడు కాక వెంకటస్వామి 450 కోట్లు మారటోరియం ఇప్పిస్తే సింగరేణి సంస్థ నిలబడిందని నిత్యం చెప్పడం, ప్రచారం చేయడం పచ్చి అబద్ధం అన్నారు. నాడు ఉన్న నష్టం 663 కోట్ల రూపాయల అని నాడు మారటోరియం ఇప్పించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఇది వాస్తవం అన్నారు. నాడు జాతీయ సంఘాలతో చంద్రబాబు నాయుడు ఒప్పందం చేసి మారటోరియం ఇప్పించారని సింగరేణి కార్మికులు కష్టపడి పనిచేసి ప్రాణాలు త్యాగం చేసి సంస్థను లాభాల బాటలో పెట్టారని అలా సింగరేణి నిలబడిందని అన్నారు. కాక వెంకటస్వామి 450 కోట్ల రూపాయలు ఇప్పించారు అనడం పచ్చి అబద్ధం అన్నారు. ఇంకా కూడా కాక వెంకట స్వామి పేరు చెప్పుకొని బ్రతుకుతారా అంటూ ప్రశ్నించారు. మంత్రి వివేక్ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాం అని 30 నెలలు గడుస్తుంది సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తారా, నెరవేర్చరా. మెడికల్ బోర్డు కొనసాగిస్తారా లేదా చెప్పండి హామీలు అమలు చేయకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు ఏంటని ప్రశ్నించారు. కేకే 5



గని పై ప్రైవేట్ ప్రోగ్రాం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి గని పైకి వస్తే ఉద్యోగాల కోసం ఏమైనా చెప్తారా, ఉద్యోగుల కోసం ఏమైనా చేస్తారా, బోనస్, ఉద్యోగానికి భద్రత, హక్కులు, జీతాలు పెంచడం వంటివి కార్మికులు ఆశించడం జరుగుతుందని అన్నారు. వ్యంగ్యంగా శ్రమశక్తి అవార్డ్ అట అంటూ మంత్రి రవీంద్రభారతిలో ఇచ్చారు అదే మంత్రి మళ్ళీ ఇక్కడ గని పై ఇవ్వడం, సన్మానం చేయడం ఏంటి అని కార్మికులు నవ్వుతున్నారు, చెంపలు వేసుకుంటున్నారు ఏంటి ఈ విడ్డూరమని అని అన్నారు. కార్మిక శాఖ మంత్రి ఐదు నిమిషాలు గనిలోకి దిగితే కార్మికుల కష్టాలు తెలుస్తాయా పత్రికల్లో ప్రచారాలు ఏంటి ఈ దుస్థితి ఏంటి ఎనిమిది గంటలు గనిలో ఉంటే తెలుస్తుంది కార్మికుల కష్టం ఏంటో అన్నారు. అది చేయకుండా నిర్లజ్జగా పచ్చి అబద్ధాలు చెప్పడం కార్మికులు, శ్రామికులు, రైతులు, అన్ని వర్గాలను యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేయడం తప్ప మరొకటి కాదు అన్నారు. మంత్రి వివేక్ అలాగే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మెడికల్ బోర్డు నిర్వహించాలని అన్నారు. మందమర్రిలో పరిశ్రమలు స్థాపించి 45 వేల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తా అన్నారు ఇంకా ఎప్పుడు ఇస్తావు సార్ అంటూ 30 నెలలు అయిపోయింది మందమర్రి పరిస్థితి మొత్తం జీరో స్థాయికి పడిపోయింది ఇంకా ఎప్పుడు ఉద్యోగాలు ఇస్తారు అంటూ ప్రశ్నించారు. ఒక అబద్ధం వందసార్లు చెప్తే అది నిజం కాదు అంటూ కాంగ్రెస్ పార్టీకి పని చేయడం రాదు, పనిచేసే వారిని విమర్శించడం తప్ప మరొకటి రాదు. కార్మికులు చెప్పులతో కొడతారు కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు అన్నారు. 72 హక్కులు తెచ్చింది మేము కల్పించింది భారత రాష్ట్ర సమితి పార్టీ అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, బెల్లం అశోక్, పంజాల ఈశ్వర్, బాబురావు, వీరా రెడ్డి, కొండల్ రావు, కుడాల తిరుపతి, కరుకూరి తిరుపతి, బైరీ శంకర్, శివ నాయక్, గాలిపెల్లి తిరుపతి, అఫ్జల్ ఉద్దీన్, అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కళా సంస్థ 37వ వార్షికోత్సవ సంబరాలు యెల్ల పోశెట్టి సరిత 37వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## కళా తపస్వి యెల్ల పోశెట్టి రాష్ట్ర కన్వీనర్

జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయం వేములవాడ నందు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టియుఎఫ్ తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి సరిత గార్ల37వ వివాహ వార్షికోత్సవం స్నేహ బృందం ఆర్కెస్ట్రా కల్చరల్ అకాడమీ కళా సంస్థ 37వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసి మిఠాయిలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ముందుగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడెమొక్కు చెల్లించుకున్నారు. వివాహ వార్షికోత్సవ వేడుకల అనంతరం కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ నేనూ నాతోటి ఆరుగురు కళా కారులతో కలిసి తేదీ 16-2-1989న బుధ వారం సాయంత్రం స్నేహ బృందం ఆర్కెస్ట్రా కల్చర్ అకాడమీ కళా సంస్థను స్థాపించి మూడు నెలలకు అనగా తేదీ 16-5-1989 వివాహం జరగడం కళా సంస్థను స్థాపించడం నాకు సంతోషంగా ఉందని తెలియజేస్తూ 1999 న వేములవాడ నృత్య కళా సేవా సంస్థ స్థాపించి వేసవి కాలంలో ఉచిత నృత్య శిక్షణ తరగతులు నిర్వహించిఅందులో శిక్షణ పొందిన కళాకారులు కళాకారిణిలు జిల్లా, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొని వారు కళా ప్రదర్శనలు ఇవ్వడం నాకు ఆనందాన్ని కలుగజేసింది . అనంతరం కళా సంస్థలకు దాతలుగా అధ్యక్షులుగా డాన్స్ మాస్టర్లతో కలిసి కళాసంస్థలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ ప్రతి సంవత్సరం కళాసంస్థ వార్షికోత్సవం వివాహ వార్షికోత్సవం కళాకారుల మధ్య జరుగుతూ వుంది కానీ ఈ సంవత్సరం మాత్రం మా కుటుంబ సభ్యుల మధ్య అనగా ముగ్గురు కుమార్తెలు ముగ్గురు అల్లులు మనుమడు మనుమరాళ్ళ మధ్య జరిగిందని తెలియజేస్తూ ఆలాగే ఇతర జిల్లాల నుండి కళాకారులు మహిళా







కళాకారిణిలు మా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన బంధు మిత్రులు కళా పోషకులు వ్యాపారులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎలెక్ట్రానిక్ మీడియా, ప్రెస్ మీడియా పాత్రికేయులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాయొక్క హృదయపూర్వక కళాభివందనములు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది.....

## మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం....

## బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి....

**నీలగిరి వార్త స్టాఫ్ రిపోర్టర్**

ఎన్నికల సమయంలో ఎలాంటి శరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచిందని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. శని వారం అల్వాల పురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకైనా రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేశారా అని ప్రశ్నించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలపై ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.?రుణమాఫీ కాకపోవడం వల్ల బ్యాంకుల అప్పులు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రుణాలు రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని కూడా ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. రైతులు పండించిన చివర గింజ వరకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతో మిల్లర్లు, అధికారులు కలిసి కుమ్మక్కయి రైతులను నట్టేట ముంచారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని,రాబోయే వానాకాలం సీజన్ నుండి నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అగ్రికల్చర్ ఆఫీసర్లు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర పెంచినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మామిడి తోటలను పరిశీలించారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి అశోక్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెలివోలు చిట్టిబాబు, సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, యడ్లపల్లి రామారావు, వెంకట నరసయ్య, గోదేశీ లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు......





# వరి పంటలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

## -శాస్త్రవేత్తలు డాక్టర్ పి.అరుణ్ కుమార్, డాక్టర్ టి. శ్రావణ్

## -వెంకటాపూర్ లో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన

**మంథని ప్రతినిధి నీలగిరి వార్త , మే 16 :**

రైతులు వరి పంటలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, అవసరాల మేరకే యూరియా, ఇతర ఎరువులను వినియోగించాలని జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ పి. అరుణ్ కుమార్, డాక్టర్ టి. శ్రావణ్ లు సూచించారు. మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ పి. అరుణ్ కుమార్, డాక్టర్ టి. శ్రావణ్ పాల్గొని రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక యూరియా వాడకం వల్ల నేల సారత్వం తగ్గిపోవడంతో పాటు దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. సమతుల్య ఎరువుల వినియోగం, సూక్ష్మపోషకాలు ఉపయోగించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని వివరించారు. దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చని తెలిపారు. వివిధ వరి వంగడాల ఎంపిక, నీటి ఆదా పద్ధతులు, డ్రిప్ మరియు ప్రత్యామ్నాయ నీటి నిర్వహణ విధానాలపై కూడా శాస్త్రవేత్తలు వివరించారు. వరి, మొక్కజొన్న ఎల దహనం వల్ల కార్బన్ డయాక్సైడ్ విడుదలై వాతావరణ కాలుష్యం మరియు ఉష్ణోగ్రత పెరుగుదల జరుగుతుందని హెచ్చరించారు. అదనంగా, సమగ్ర పురుగుల నిర్వహణ విధానాలను పాటించడం ద్వారా పురుగు మందుల వాడకాన్ని తగ్గించవచ్చని సూచించారు. రైతులు సమూహంగా శాస్త్రీయ సాగు పద్ధతులు అవలంబిస్తే ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మధుకర్, గ్రామ సర్పంచ్ పోచయ్యతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రైతులు తమ సమస్యలను శాస్త్రవేత్తలతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# వేములవాడ బ్రాంచ్ లైబ్రరీలో గ్రంథాలయ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక విద్య వారోత్సవాలు వేములవాడ బ్రాంచ్ లైబ్రరీలో గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సీనియర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు శ్రీధర్ మహేష్ పాఠకులు గంగరాజం శ్రీనివాస్ రాజు మహేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రంథాలయ లైబ్రేరియన్ అనిత సహాయకులు సగ్గ కాశీనాథం రాజశేఖర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారని గ్రంథాలయ లైబ్రేరియన్ అనిత తెలిపారు.




# బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా అడిచెర్ల రాజు

**కరీంనగర్ మే 16 నీలగిరి వార్త**




భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన అడిచెర్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఓబిసి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన అడిచెర్ల రాజు మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శి ఆఫీస్ బేరర్ గా అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ ,రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లతోపాటు నా నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులకు మిత్రులు శ్రేయోభిలాషులు కార్యకర్తలకు అందరికీ అడిచెర్ల రాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం , ఓబీసీ మోర్చా బలోపేతం కోసం తన వంతు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు లేఖ

**నీలగిరి వార్త మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 16 శనివారం**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ నుంచి కీసర వరకు ప్రధాన రహదారిపై వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి లేఖ రాశారు ఘట్కేసర్ డెమోక్రాటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల ఎంపీని కలిశారు రాత్రి వేళల్లో వీధి దీపాలు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు..


EATALA RAJENDER

D.O.Lr.No. 212/ MP, Malkajgiri & Chairperson, JCOP/ 2026 Dt.

Dear Vinay Krishna Reddy garu,

With regards,

# TGSGDCFL చైర్మన్ సరిత తిరుపతయ్య ని మర్యాదపూర్వకలంగా కలిసిన మీూా లు

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి రామకృష్ణ నీలగిరి వార్త మే 15**

తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య (TGSGDCFL) చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సరిత తిరుపతయ్యగారిని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలు శనివారం హైదరాబాదులోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు సరితమ్మ గారికి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

